గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.రాజా ఎలాంగో

క్రిమినల్ అప్పీల్ నెంబరు.658/2016

తీర్పు:

హైదరాబాద్ స్పెషల్ జడ్జి, ఎకనామిక్ అఫెన్సెస్ –8వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, తేదీ. 06-08-2015న సి.సి. నెం.102/2013లో వెలువరించిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఫిర్యాది ఈ అప్పీలు దాఖలు చేశాడు.

పైనుదాహరించిన సి.సి.లో అప్పీలుదారు కంపెనీస్ యాక్ట్ 1956లోని సెక్షన్ 630 కింద ఇంకా భారత నేర శిక్షాస్మృతి (ఐ.పి.సి)లోని సెక్షన్ 409 కింద ఒకటో ప్రతివాది పైన ఫిర్యాదు దాఖలు చేశాడు. ప్రస్తుత కేసులో, నిందితుడి పైన నాన్ బెయిలబుల్ వారంటులు (యన్.బి.డబ్ల్యులు) జారీ అయ్యాయి మరియు అవి పెండింగులో ఉన్నాయి. ఫిర్యాది ప్రాసెస్ ఫీజును జమ చేయలేదు. తేదీ.06-08-2015న,వివేకవంతుడైన స్పెషల్ జడ్జి సి.సి.ని కొట్టివేస్తూ ఈ దిగువ ఉత్తర్వులనువెలువరించారు:

> "ఫిర్యాది గైర్హాజర్ అయ్యాడు అతని తరపున సాయంత్రం 4 గంటల వరకు ఎవరు హాజరు కాలేదు. అనేక వాయిదాలు ఇచ్చినప్పటికి, నిందితుడిపైన ఎన్.బి.డబ్ల్యులు జారీ చేయడానికి ఫిర్యాది ప్రాసెస్ ఫీజు జమ చేయలేదు. ప్రాసెస్ ఫీజు] జమ చేయడంలో ఫిర్యాది విఫలమయినందు వల్ల కేసును మరోసారి వాయిదా వేయడంలో ఎలాంటి ప్రయోజనము లేదు. కేసును కొనసాగించడానికి ఫిర్యాది ఎలాంటి ఆసక్తి కనబరచడం లేదు. ఫిర్యాది విచారణకు పదే పదే గైర్హాజరవుతున్నాడని గతంలో ఇచ్చిన డాకెట్ (విషయ సూచి) లోని ఉత్తర్వుల ద్వారా విశదమవుతోంది. ఈ కోర్టులో కేసును పెండింగులో

పెట్టుట వలన ఏ ప్రయోజనం లేదు.అందువల్ల, సెక్షన్ 256 సి.ఆర్.పి.సి ప్రకారం ఫిర్యాదును కొట్టివేస్తున్నాము.”

పై ఉత్తర్వు వలన వ్యధితుడైన అప్పీలుదారుడు- ఫిర్యాది ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

వాదనలు విని రికార్డులలోని సాక్ష్యాలను వివరంగా పరిశీలించాము.

అప్పీలుదారు తరపున విద్యాంతుడైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఒకటో ప్రతివాది పైన జారీ అయిన ఎన్.బిడబ్ల్యులు పెండింగులో ఉన్నాయని మరియు వచ్చే విచారణ తేదీకి అధికార ప్రకటన జారీ  చేయాల్సిందిగా అభ్యర్థిస్తూ పిటిషను దాఖలు చేయాలన్న ఉద్దేశంతో ప్రాసెస్ ఫీజును జమ చేయలేదని, అదే కాకుండా నిందితుడు నివాస ముంటున్న యు.యస్.ఏ.లో ఎన్.బి.డబ్ల్యులు ఎగ్జిక్యూట్ చేయలేరని మరియు ఫిర్యాది విచారణ తేదీ అయిన 06-08-2015ను 12-08-2015గా తప్పుగా అర్థం చేసుకున్నాడని,అందువల్ల అతను కోర్టులో హాజరు కాలేకపోయాడని మరియు అతని గైర్హాజరీ ఉద్దేశ పూర్వకమైనది గాని ఉదాశీనమైనది గాని కాదని నివేదించాడు.

కేసులోని అంశాలు, వివరాలు ఇంకా అప్పీలుదారు తరపు న్యాయవాది వినతులు పరిశీలించిన మీదట ఈ కోర్టు పైన చెప్పబడిన సి.సి.ని పునరుద్ధరించడానికే మొగ్గు చూపుతోంది.

స్పెషల్ జడ్జి, ఎకనమిక్ అఫెన్సెస్ -8వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్  జడ్జి, హైదరాబాద్ సి.సి.నెం.102/2013లో జారీ చేసిన ఉత్తర్వులు రద్దు చేస్తూ క్రిమినల్ అప్పీలు అనుమతిసున్నాము. పర్యవసానంగా సి.సి.నెం.102/2013

పునరుద్ధరించబడింది. మరియు వివేకవంతుడైన స్పెషల్ జడ్జి చట్ట ప్రకారం కొనసాగించాలని ఆదేశించబడినారు. ఈ అప్పీలులో ఏవైన ఇతర పిటిషన్లు పెండింగులో ఉంటే అవి ముగించబడినవి.

-------------------
రాజా ఎలాంగో, న్యాయమూర్తి

26 జులై, 2016

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రాజా ఎలాంగో

–

క్రిమినల్ అప్పీలు నెం.658/2016

–

తేదీ.26.7.2016